# హరితహారం, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు







ఆదివారం 21 జూన్ 2026 పేజీలు : 8

**రాయికోడ్ జూన్ 20 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని హూల్గెర గ్రామంలో ఎన్ఎస్ఎస్ మరియు రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో హరితహారం, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైసమ్మగూడలోని మల్లా రెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. అలాగే గ్రామ వీధులను శుభ్రపరిచి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొంటూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లా రెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సాయిలు, ఆదిత్య, త్రినాథ్, కార్తీక్, చంద్రశేఖర్, హరీష్, శశిధర్, ఉప సర్పంచ్ అశోక్, పంచాయతీ కార్యదర్శి శివప్ప తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్తులు కూడా విద్యార్థుల సేవా కార్యక్రమాలకు మద్దతు తెలియజేశారు.

# ప్రతిభావంతులకు సైకిళ్ల పంపిణీ

**విద్యార్థుల భవిష్యత్‌కు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రోత్సాహం.**

**35 లక్షల సొంత నిధులతో సైకిళ్ల పంపిణీ**

**పటాన్ చెరు లో తొలిసారి వినూత్న కార్యక్రమం**

**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మెరిట్ విద్యార్థులకు బహుమతి**



# భక్తిశ్రద్ధలతో వరుణయాగం..!

**వర్షాల కోసం ప్రత్యేక పూజలు**

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**





# వైభవంగా మహాపడిపూజ

**తరలివచ్చిన భక్తులు.. అంగరంగ వైభవంగా రజతోత్సవ వేడుకలు**





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 20 :** భక్తుల జయ జయ ధ్వానాలు వేదపండితుల మంత్రోచ్ఛరణాల నడుమ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది ఆలయ రజతోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం స్థానిక ఆలయంలో మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రమణ్య స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్పస్వామి ఉత్సవవిగ్రహానికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలతో స్వామిని అలంకరిం చారు .అనంతరం రంగంపేట మదనానంద పీఠాధీశ్వరులు మాదవానంద సరస్వతీ స్వామి, గురుస్వామి హరిదాస్ పడి వెలిగించారు. మహాపడి పూజకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, తిలకించి తన్మయత్వం పొందారు. అనంతరం మాధవానంద సరస్వతీ స్వామి అనుగ్రహణ భాషణం చేశారు. పరమాత్ముడు ఇచ్చిన జీవితంలో పుణ్యం ఆచించుకోవాలని సూచించారు. దేవుడికి పూజ చేయాలన్నా ఏదీ చేయాలన్నా శరీరం కోసమని, అది ఇచ్చిన తల్లిదండ్రుల కంటే మించిన దేవుడు ప్రపంచంలో ఎవరు లేరన్నారు. దేవుడిపై పూలు, పాలు పోసి, పండ్లు వేసి తల్లిదండ్రులను పరాయి ఇండ్ల పాలు చేయరాదని, వారు బిక్షాటన చేసేలా చేయవద్దని సూచించారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి, పడిపూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే ఆలయానికి 50 తులాల వెండిని బహుకరించారు. మహపడి పూజతో రజతోత్సవ వేడుకలు ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ సేవకులు వైద్యరాజు, పూజారి అశోక్, కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, ఉదయ్ కుమార్ , మున్సిపల్ మార్కెట్ మాజీ చైర్మన్లు జగపతి, కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు వీర్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి కొండ శ్రీనివాస్, వెంకట్ నారాయణ, రమేశ్, ఉప్పల శ్రీనివాస్, పార్థీవనాథ్, లక్ష్మిపతి పాల్గొన్నారు.

# టీజీఐసీ పారిశ్రామికవాడలో వైన్ షాపు
# జాతీయ రహదారి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్

- మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ మీడియాపై గౌరవం లేదా పోలీసులకు
- మనోహరాబాద్ మీడియం కు జిల్లా ఎస్పీ స్వేచ్ఛ కల్పించాలి ఎస్పై పై చర్యలు చేపట్టాలి
- మీడియాకు విలువివ్వని మనోహరాబాద్ ఎస్సై
- ఐదు గంటల నుంచి 6 గంటల వరకే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు
- కార్లు ఆటోలు చెక్ చేయకుండా సామాన్య ప్రజలు డ్యూటీలో పోయి వస్తుంటే బైకులను చెక్ చేస్తున్న పోలీసులు
- సామాన్య ప్రజలపై ప్రభుత్వ జులుమా లేక అధికారుల జూలోమా?








**మనోహరాబాద్, టు జీరో ( ప్రజా జ్యోతి )** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి కాలాకల్ టి జి ఐ సి పారిశ్రామికవాడలో వైన్ షాప్ ఏర్పాటు చేసి నుంచి సామాన్య ప్రజలపై పోలీసులు గురి పెట్టారు. నిత్యం కూలి పని చేసుకొని వస్తూ కాస్త సేద తీరితే వారిని సమయం ఐదు గంటల నుంచి 6 గంటల వరకు మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ కోర్టుపాలు చేస్తున్నారని వాహనదారులు విమర్శిస్తున్నారు. రాంగ్ రూట్లో వస్తే 1750 డ్రంక్ అండ్ డ్రైవ్ కు ఇష్టారాజ్యంగా ఫైన్లు వేస్తూ వారిపై మనోహరాబాద్ పోలీసులు జులుం చూపిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఏంటి గడుస్తున్నా బదిలీలు కాకపోవడమే ఎవ్వరు ఎటువంటి వాళ్ళని తెలిసినా విలువలు ఇవ్వకుండా పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఒక విలేఖరిగా ఫోన్ చేసి తెలిసిన వ్యక్తి అని చెప్పినా కూడా ఎవ్వరేం నా చట్టం చుట్టం కాదంటూ ఇష్టం గోష్ గా మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్నారు. జిల్లా ఎస్పీ గారు మనోరాబాద్ మీడియాకు స్వేచ్ఛ లేదా మీడియా అంటే చిన్న చూప మనోహరాబాద్ ఒక్కటే అని మీ దృష్టిలో ఉందా ఎస్సై వ్యవహారం పై చర్యలు తీసుకోవాలని పలువురు మీడియా కోరుతుంది. ఒక మీడియా ప్రెస్ క్లబ్ కు విలువియని ఎస్ఐ ఎందుకున్నాడు అనే అంశంపై చర్యలు చేపట్టాలి జిల్లా ఎస్పీ.

## నీట్ (యూజీ)--2026 పరీక్ష అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 20:** జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో నిర్వహించ నున్న నీట్(యూజీ)-- 2026 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించా లని కలెక్టర్ సూచించారు.

**అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి:**

ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు

ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు

రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో

పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే

**పాటించాల్సిన సూచనలు:**

అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి

పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి

**నిషేధిత వస్తువులు:**

స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు

ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు

అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు.

పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీట్ (యూజీ)--2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజీయే రాజమార్గం..
## లోక్ అదాలత్ తీర్పే అంతిమం
### కక్షిదారులకు న్యాయమూర్తి హేమలత సూచన




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** కక్షిదారులు పంతాలకు పోకుండా పరస్పర సహకారంతో కేసులను రాజీ చేసుకోవడమే రాజమార్గమని న్యాయమూర్తి హేమలత పేర్కొన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి మాట్లాడారు. రాజీ చేయదగిన కేసుల్లో ఇరువర్గాలు స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా వెలువడే తీర్పే అంతిమమని, దీనిపై పైకోర్టుల్లో అప్పీలుకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బాల్ రెడ్డి, ఏపీపీ ఆర్.రాఘవేందర్, బెంచ్ మెంబర్లు శాస్త్రుల మధుశ్రీశర్మ, న్యాయవాదులు కె.రాజు నాయక్, పి.సుధాకర్, స్వరూప రాణి, కె.నాగరాజు, రవి నాయక్, కోర్టు సూపరింటెండెంట్ సూర్యప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటోలకే వేరుచేసిన చెత్త..



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణంలోని ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను తడి, పొడి, హానికర, ప్రమాదకర చెత్తగా నాలుగు రకాలుగా విభజించి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలని కమిషనర్ సాయికుమార్ సూచించారు. శనివారం 13వ వార్డులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజలంతా విడివిడి డబ్బాల ద్వారానే చెత్తను అందించి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. అనంతరం ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో భాగంగా మెదక్ రోడ్డులోని రెడ్‌ఫోర్ట్ నుంచి గురుకుల పాఠశాల వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని సిబ్బందితో కలిసి తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నస్తీపూర్‌లో యోగ దినోత్సవం వేడుకలు



**హత్నూర 20 జూన్ (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం నాడు నస్తీపూర్ ప్రాథమిక పాఠశాలలో యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకనాథం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పాటు దీర్ఘాయుష్షు పొందవచ్చన్నారు. విద్యార్థులకు ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తిని పెంచుతుంది దాని వల్ల పాఠం వినటం గుర్తుంచుకోవడం సులభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, విద్యా వాలంటీర్ ప్రవళిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా తంత్రం జీవన యంత్రం

,, జీవుల మనుగడలో మిళ్మితమైన యోగ క్రియ,,,,,
సహజ సిద్ధంగానే విశ్వమంత విస్తరించిన యోగశక్తి,,,
వేదాలలో పురాణాలలో అష్టసిద్ధులకు మూలం,,,,,
దేవతల భంగిమలన్నీ యోగాసనాలే,,,,
అసాధ్యాలను సుసాధ్యాలు చేసే యోగాక్రియ సనాతనం,
వేదాల నుండి యోగ దర్శనం పతాంజలి సంకలనం,,,





**ప్రజా జ్యోతి రామయంపేట్ జూన్ 20,,,** జీవుల జీవన తంత్రానికి యోగ ఒక యంత్రంగా పనిచేస్తుంది దేహమనే జడ పదార్థానికి ఆత్మ మనసుల సమన్వయానికి యోగ ప్రక్రియ అనుసంధానంగా పనిచేస్తుందని జీవన్ముక్తికి పరమార్థతో ఏకం కావడానికి కూడా యోగాన్ని మూల కారణమని యోగా దర్శనం మరియు దాన్ని వేదాల నుండి సంకలనం చేసిన పతంజలి మహర్షి కైవల్య పాదంలో తెలుపుతాడు యోగమనేది మానవులకే కాకుండా ప్రతి జీవి అంతర్లీనంలో భాగమై సహజ సిద్ధంగానే శ్వాస నిశ్వాసల మరియు ఆసన్న ఏకాగ్రతల ప్రక్రియను నడిపిస్తున్నాయని మనకు 84 లక్షల యోగాసనాలు అన్నీ కూడా 84 లక్షల జీవుల ఆసనాలతో నిరూపమవుతుంది విశ్వమంతా అతిథిగా ఉత్సాహిస్వాసన యోగ క్రియను ప్రాణాయామాన్ని కొనసాగిస్తుంటేనే మనం కూడా విశ్వాసం విశ్వాసాలు జీవ మనుగడ కొనసాగిస్తున్నామని విశ్వశక్తి ప్రతిరోజు మనము యోగా ప్రక్రియలు చేసినా చేయకుండానే మనం నడిపిస్తున్నాయి కానీ శరీరంలో ఇంధనం రక్త ప్రవాహ శక్తి అచేతన శక్తి కొంతకాలం వరకు శరీరంలోని కణాలు 72, వేలనాడులు కాలప్రవాహంలో బలహీనాలుగా మారుతాయి కానీ ఆత్మశక్తి నిరంతరం ధ్యానంలో ఉండి విశ్వంతో తన పనిని తన కొనసాగిస్తున్న మనసు యొక్క వికల్ప స్థితుల వల్ల ఆత్మతో సంపర్కం లేకపోవడంతో జీవి తన అంతిమ కాలానికి ప్రయాణం అవుతున్నది కానీ యోగా ప్రక్రియలను సహజ సిద్ధ జీవక్రియ నిరంతరం కొనసాగుతూ యుగాలుగా కూడా నిలబెట్టే శక్తి యోగ కు ఉన్నది యోగా మనం అనుకున్నట్టు చూస్తున్నట్టు శరీర భంగిమలు కాకుండా శ్వాస నిస్వాసన నియంత్రణ ప్రాణాయామ ప్రక్రియ జీవనాధుల అనుసంధానం జరుగుతూ ఉంటే నిరంతరం జీవి అమృత వాహిని గా కొనసాగుతుంది గత యుగాలలో గురుముక్కుత తప్ప యోగ శాస్త్ర యోగ దర్శన యోగా ప్రక్రియలు లభించేవి కావు కానీ నేటి యుగంలో ఎందరో యోగ సాధకులు ఆచార్యులు ప్రచార సాధనాల ద్వారా మన ముందు ఉంచుతున్న మనం మాత్రం దానిని గ్రహించకుండా మన దిన చర్యల్లో వివిధ మనోవి కల్ప కార్యక్రమాలకు చేరువవుతున్నాం యోగాన్ని నమ్ముకుంటే యోగాన్ని సాధిస్తే యోగాన్ని చేస్తుంటే నీవు నిరంతరం అమరుడవై ఉంటావని యోగా శాస్త్రం తెలుపుతున్నది ప్రతి ఒక్కరూ శిల్ప సాధన యోగ ద్వారా తమ అనేక రోగాలను తగ్గించుకోవడమే కాకుండా శ్వాస నిస్వాస కుంభక ముద్రలు సాధన చేస్తుంటే దాని ఫలితాలు అమ్మెగంగా మనల్ని కాకుండా ఓంకార నాదంతో మన చుట్టూ వాతావరణ అని కూడా ఆక్సిజన్ ను ప్రసరిస్తున్నది పరిశోధనలో ఓంకారం సాధన ద్వారా ఆక్సిజన్ అనేది శరీరంలోని అన్ని నాడులకు ప్రవహించడమే కాక ఆ నాదం సామూహికంగా చేస్తే ఆ ప్రాంతమంతా కూడా ఆక్సిజన్ నిండుతుందని పరిశోధకులు తెలుపుతున్నారు రామాయంపేట పట్టణంలో గత 30 సంవత్సరాలుగా యోగా సాధన కొనసాగుతుండగా ఎందరో రాష్ట్ర జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో కూడా రామాయంపేటకు యోగ ప్రతిష్ట తీసుకువచ్చారు యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో కూడా ప్రతి సంవత్సరం విద్యార్థులకు పాఠశాలలో యోగా ప్రదర్శనలు యోగాను పరిచయం చేయడం





యోగ ప్రక్రియలు నేర్పించడం జరుగుతుంది. యోగాను సాధన చేద్దాం రోగ రహిత సమాజాన్ని అమృత వాతావరణాన్ని నిర్మించడం జరుగుతుంది అంబర్పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యోగ డే కార్యక్రమాలను యోగా మాస్టర్ సత్యనారాయణ నిర్వహించారు వారికి అనేక రకాల యోగా ఆసనాలను అభ్యాసన చేయించారు విద్యార్థులు అతి చిన్న పిల్లలు ఆసనాలు వేసి యోగాను ఆస్వాదించారు

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

మహా పడి పూజలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.
అయ్యప్ప స్వామివారికి 50 తులాల వెండి సమర్పణ.
మెదక్ లో ఘనంగా అయ్యప్ప స్వామి రజతోత్సవాలు..





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 20:** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.మెదక్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో రజతోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన మహా పడి పూజ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ మాధవ నంద స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ అయ్యప్ప స్వామి దేవాలయంలో రజతోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు కేంద్రాలుగా నిలుస్తూ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ రజతోత్సవాల విజయవంతానికి కృషి చేస్తున్న అయ్యప్ప భక్త సేవా సమాజం సభ్యులను,భక్తులను అభినందించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారికి 50 తులాల వెండిని సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు వైద్య రాజు పంతులు పద్మ దేవేందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి,కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ లు బట్టి ఉదయ్ కుమార్, మాయ. గంగామణి,నాయకులు లింగా రెడ్డి,మాయ మల్లేశం,కిష్టయ్య, సాయి, మోహన్ నాయక్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల భవితవ్యంపై ఆందోళన..

**23న రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్ల బంద్‌కు ఏబీవీపీ పిలుపు**



**అందోలు, జూన్ 20(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విధానంపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా హక్కులకు భంగం కలుగుతుందని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా హాస్టల్ కన్వీనర్ సాయి కృష్ణ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేయాలనే ప్రభుత్వ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను తొలగించి, మూడు లేదా నాలుగు మండలాలకు ఒకే పాఠశాల ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన గ్రామీణ విద్యను నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. గ్రామాలకు దూరంగా పాఠశాలలు ఏర్పాటు చేస్తే చిన్నారులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని, ముఖ్యంగా పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ రోజురోజుకూ పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులతో పాటు టీచింగ్, నాన్-టీచింగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి ఫుడ్ పాయిజన్ ఘటనలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి-2020) అమలుతో పాటు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్వహిస్తున్న పుస్తకాలు, యూనిఫాంల బలవంతపు విక్రయాలను నిషేధించాలని సాయి కృష్ణ డిమాండ్ చేశారు.

# ప్రతిభావంతులకు సైకిళ్ల పంపిణీ








**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పటాన్ చెరు నియోజకవర్గ చరిత్రలోనే తొలిసారిగా పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 438 మంది విద్యార్థులకు 35 లక్షల సొంత నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను విద్యార్థుల పంపిణీ చేశారు,పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ జరిగింది. నియోజకవర్గంలోని 48 ప్రభుత్వ, 89 ప్రైవేటు పాఠశాలల్లో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 438 మంది విద్యార్థులకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాల సాధనకు మరింత ఉత్సాహం కల్పించవచ్చనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాది పదో తరగతి విద్యార్థులకు మానసిక వికాస శిక్షణా తరగతులు, పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ విద్యా సంవత్సరం నుంచి సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ ప్రోత్సాహకం మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థుల జీవితంలో కీలక మలుపు అని, ఈ దశలో సాధించే ఫలితాలే భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, విద్యార్థుల అభ్యున్నతి కోసం తమవంతు సహకారం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విద్యారంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యుత్ శాఖ అధికారిని కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, జూన్ 20(ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల టీజీ ఎస్ పిడిసిఎల్ కార్యాలయంలో సూపర్ టెండింగ్ ఇంజనీర్ ని కలిసి జహీరాబాద్ నియోజకవర్గంలో ఎలెక్ట్రిక్ పోల్స్ రెవల్యూషన్ గురించి శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు కలవడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పాస్తాపూర్ నుండి కుప్పానగర్ రోడ్డు కిలో మీటర్ 12/6 నుండి 14/6 వరకు (కిలోమీటర్ 13/1200 నుండి 14/6 పరిధిలో పనులు)అభివృద్ధి పనులకు సిఆర్ ఎఫ్ కింద జి.ఓ.ఆర్టి.నం.136, తేదీ: ఏప్రిల్ 28 2022 ద్వారా నిధులు మంజూ రయ్యాయి.ఈ పనులను 2023 సంవత్సరం లో 'మెసర్స్ బాలాజీ హాట్ మిక్స్ కంపెనీ' అనే ఏజెన్సీకి అప్పగించడం జరిగింది. ఈ పనులు ప్రస్తుతం సంగారెడ్డి డివిజన్ ఆర్‌డబి (రోడ్లు, భవనాల శాఖ) పర్యవేక్షణలో జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రతిపాదిత రహదారి సరిహద్దు ల్లో (=శ్ఘుస ౘాశ్రీఱస్త్రఅఎవత్) పలు విద్యుత్ స్తంభాలు వస్తున్నాయని, వాటిని అక్కడి నుండి మార్చడం (ౚాష్ట్రఉట్ఱఅస్త్ర) ఎంతో అవసర మని గమనించడమైనది. అంతే కాకుండా, గతంలో చేసిన అభ్యర్థన మేరకు ఝరాసంగం మండలానికి చెందిన (టిజిఎస్ పిడిసిఎల్) ఆధికారులు విద్యుత్ లైన్ల మార్పిడి కోసం రూ88.47 లక్షల అంచనా వ్యయంతో కూడిన నివేదికను ( జుర్ఱమ్ఞ్వ చీశీ.-2023-90-04-12-01-022 ) సమర్పించారు. అయితే, ఇప్పటి వరకు ఆ స్తంభాలను మార్చడం జరగలేదు. కావున, పైన పేర్కొన్న అంచనా వ్యయం (జుర్ఱమ్ఞ్వ) చాలా ఎక్కువగా ఉన్నందున, సాధ్యమైనంత మేరకు ఆ అంచనాను పునః పరిశీలించి, పునఃసమీక్షించాలని (=వ-వఝుశ్రీబ్ఞ్వ), సవరించిన అంచనా వివరాలను వీలైనంత త్వరగా అందించాలని, ఇటీవల కొత్తూరు (బి) గ్రామంలో పర్యటనలో భాగంగా గ్రామస్తులు ఎలెక్ట్రిక్ ఐరన్ పోల్స్ విషయం నా దృష్టికి తీసుకోరావడం జరిగింది. గ్రామంలో వర్షాల కారణంగా ఐరన్ పోల్స్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున వాటిని వెంటనే మార్చాలని వినతి పత్రం అందజేశారు.

# జహీరాబాద్ ప్రభుత్వ హైస్కూల్లో నీటి సమస్య పరిష్కరించాలి




కాంపౌండ్ వాల్ నిర్మించాలి, ఇతర సమస్యలు పరిష్కరించాలి
సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్
సిపిఎం ఆధ్వర్యంలో పాఠశాల సందర్శన

**జహీరాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామాలు చిన్న పట్టణ కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కూడా పట్టించుకోవాలని అనేక సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నారని, ప్రభుత్వ హైస్కూల్లో ఉన్న అనేక రకాల సమస్యలు ఉన్నాయని, ప్రధానంగా కనీసం తాగడానికి నీరు కూడా లేవని నీటి సమస్య తీవ్రంగా ఉందని బోరు పాడైందనీ, కాంపౌండ్ వాల్ లేకుండా పాఠశాల పూర్తిగా ఇబ్బందుల్లో ఉందని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే సమస్య లను పరిష్కరించాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ



సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ మాట్లాడుతూ పట్టణ నది బొడ్డులో ఉన్న ప్రభుత్వ హైస్కూల్లో తాగడానికి కూడా కనీసం నీరు లేకపోవడం సరైనది కాదని కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ఆకతాయిలు తరగతి గదుల తాళాలు పగలగొట్టి ఫ్యాన్లు స్విచ్ బోర్డులు లైట్లు ధ్వంసం చేయడమే కాకుండా మద్యం తాగి అక్కడే బాటిళ్లు పాఠశాల ఆవరణలో పడేస్తున్నారని దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని వెంటనే పాడైన బోరును సరిచేయాలని లేదంటే కొత్త బోర్ వేసి నీటి సదుపాయం కల్పించాలని, కొత్తగా నిర్మించిన 8 తరగతి గదులను ప్రారంభించాలని, నీరు లేక కనీసం టాయిలెట్స్ కూడా ఉపయోగించ కుండా విద్యార్థులు ఇబ్బందులు పడటం ఈ ప్రభుత్వానికి తగదని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేష్ ముజాహిద్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని
# నిలదీసిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

పంట కొనుగోలు, రైతుబంధు బకాయిలు, యూరియా కొరతపై తీవ్ర విమర్శలు

**అందోల్, జూన్ 20(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. రైతు డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. శనివారం అందోల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మాట్లాడిన క్రాంతి కిరణ్, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు భరోసా కల్పించారని గుర్తుచేశారు.

**పంట కొనుగోలుపై ప్రశ్నల వర్షం**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసే పంటలను మాత్రమే రాష్ట్రం కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతులకు తీవ్ర అన్యాయమని క్రాంతి కిరణ్ అన్నారు. కేంద్రం కేవలం 25 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేస్తే మిగిలిన 75 శాతం పంటను ఎవరు కొనుగోలు చేస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి, పత్తితో పాటు జొన్నలు, మొక్కజొన్నలు, శనగలు, పెసర్లు, కందులు వంటి పంటలను గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసేదని, ఇప్పుడు ప్రత్యామ్నాయ పంటల పేరుతో రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించకపోవడం, మార్కెటింగ్ భరోసా ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యమని పేర్కొన్నారు.

**రైతుబంధు, రైతు బీమాపై ఆందోళన**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు ద్వారా రైతుల ఖాతాల్లో



భారీ మొత్తంలో నిధులు జమ చేశామని, ప్రస్తుతం రైతుబంధు బకాయిలు పెరిగిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రైతు బీమా అమలులో జాప్యం, వరి బోనస్‌ను పరిమిత రకాలకే వర్తింపజేయడం కూడా రైతాంగానికి నష్టమేనన్నారు.

**యూరియా కొరత, పెరుగుతున్న సాగు వ్యయం**

వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ యూరియా సరఫరాలో సమస్యలు నెలకొన్నాయని క్రాంతి కిరణ్ అన్నారు. యాప్‌ల ద్వారా ఎరువుల విక్రయ విధానం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మార్కెట్లో కొరత వల్ల ధరలు కూడా పెరిగాయని పేర్కొన్నారు. డీజిల్ ధరల పెరుగుదల, విద్యుత్ సరఫరా సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం రైతులను మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**క్యాబినెట్ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి**

రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న పంట కొనుగోలు విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, పండించిన పంటకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. రైతు సంక్షేమం కోసం అవసరమైతే ఉద్యమాలకు కూడా సిద్ధమని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, మసాన్‌పల్లి నారాయణ, సాయికుమార్, లింగగౌడ్, కౌన్సిలర్ రత్నం, ప్రదీప్ గౌడ్, వీరారెడ్డి, పల్లె సంజీవయ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తుల కారణంగా జూన్ 21, 22 తేదీలలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత:: ఈ.ఈ. విజయలక్ష్మి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 20:** ప్రజలకు తెలియజేయునది ఏమనగా, మిషన్ భగీరథ పరిధిలోని బూసారెడ్డిపల్లి ఫిల్టర్ బెడ్ నుండి బుదేరా వరకు ఉన్న 1200 మి.మీ. ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడిన కారణంగా అత్యవసర మరమ్మత్తు పనులు చేపడుతున్నారని, మరమ్మత్తు పనుల నేపథ్యంలో జూన్ 21 (ఆదివారం) మరియు జూన్ 22 (సోమవారం) తేదీలలో క్రింది మున్సిపాలిటీలు మరియు మండలాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని మిషన్ భగీరథ ఈ.ఈ. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు: మునిపల్లి,కోహీర్, ఝరాసంగం, జహీరాబాద్, మొగుడంపల్లి,సంగారెడ్డి, కంది, సదాశివపేట కొండాపూర్,తెల్లాపూర్ అమీన్‌పూర్,ఇంద్రేశం పటాన్‌చెరు మున్సిపాలిటీలు మరియు మండలాలకు నీటి సరఫరా నిలిచి పోతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆమె కోరారు.

## రావి ఆకుపై 21 యోగా ఆసనాల అద్భుత కళాఖండం



**నారాయణఖేడ్,(ప్రజాజ్యోతి జూన్ 20:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్క రించుకుని నారాయణఖేడ్‌కు చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్ తన వినూత్న కళా ప్రతిభను మరోసారి చాటుకు న్నారు. రావి (అశ్వత్థ) ఆకుపై 21 యోగా ఆసనాలను లీఫ్ కటింగ్ ఆర్ట్ రూపంలో అద్భు తంగా రూపొందించి యోగా పట్ల తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఒకే రావి ఆకుపై యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రతిబిం బించేలా 21 విభిన్న యోగా ఆసనాలను సున్నితంగా కత్తిరించి రూపొందించిన ఈ కళాఖండం అందరినీ ఆకట్టుకుంటోంది. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగం ఎంతగానో ఉపయోగ పడుతుందనే సందేశాన్ని ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కళాఖండాన్ని రూపొందించినట్లు శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాన్ని భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలి. యోగా ప్రేమికులందరికీ నేను రూపొందించిన ఈ అశ్వత్థ పత్రాన్ని అంకితం చేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.

## నూతన ఎస్సై శ్రీకాంత్‌కు బిఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



**అందోలు, జూన్ 20, (ప్రజాజ్యోతి):** జోగిపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ ని బిఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించి, మిఠాయిలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ, జోగిపేట ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించి ప్రజల ఆదరణ పొందాలని కోరుతూ తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కేంద్రం చెప్పిన కోటా వరకే పంటలు కొంటామని, రాష్ట్రం తరపున అదనంగా ఒక్క గింజ కూడా కొనబోమని కాంగ్రెస్ ప్రభుత్వం అనడం**

# రైతులకు మరణశాసనమే.

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో 11 విడతల్లో రూ. 72, వేల కోట్ల రైతుబంధు, రూ. 29 వేల కోట్ల రుణమాఫీ, రూ. 6,800 కోట్ల రైతుబీమాతో లక్ష కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశాం. 24 గంటల ఉచిత విద్యుత్‌తో నెర్రెలు బారిన నేలలను పచ్చని మాగాణాలుగా మార్చాం. 2014లో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న పంట విస్తీర్ణాన్ని 2023 నాటికి 2.30 కోట్ల ఎకరాలకు పెంచి, తెలంగాణను 'ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియా'గా నిలిపాం. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచించింది. రేవంత్ రెడ్డి తెలంగాణ సొమ్మును ఢిల్లీకి మూటలు పంపడమే పనిగా పెట్టుకున్నారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు పేద రైతులను భయపెట్టి బలవంతంగా భూములు లాక్కుంటున్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన వందల కోట్ల అభివృద్ధి నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల జడివాన కురిపించారు. కాంగ్రెస్ మంత్రుల వ్యాఖ్యలు రైతుల నడ్డి విరిచేలా ఉన్నాయని, అన్నపూర్ణ లాంటి తెలంగాణలో అన్నదాతలను అనాథలను చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ సాధించిన ప్రగతిపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.....

"గత పదేళ్ల కేసీఆర్ పాలన వ్యవసాయానికి స్వర్ణయుగం. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ ద్వారా లక్ష కోట్లకు పైగా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కేసీఆర్‌దే. పంట విస్తీర్ణాన్ని 2 కోట్ల 30 లక్షల ఎకరాలకు పెంచి రాష్ట్రాన్ని ఫుడ్ బౌల్‌గా మార్చాం.



కరోనా కష్టకాలంలోనూ 7 వేల కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం."

రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ హామీలను కాంగ్రెస్ అటకెక్కించిందని చింత ప్రభాకర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ సంపదను ఢిల్లీకి చేరవేస్తోందని విమర్శించారు. నియోజకవర్గంలో పేద రైతులను భయపెట్టి, అన్యాయంగా అసైన్డ్ భూములను లాక్కుంటున్నారని, తాము గతంలో తెచ్చిన అభివృద్ధి నిధులను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతులు, పేద ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ నిరంతరం పోరాడుతుందని.. మళ్లీ కేసీఆర్ వస్తేనే తమ బతుకులు బాగుపడతాయని ప్రజలు నమ్ముతున్నారని చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, నాయకులు శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# మహదేవ్‌పల్లి స్కూల్లో ఉచిత పాఠ్యపుస్తకుల పంపిణీ

## సర్పంచ్ నాదర్ లక్ష్మీ పోచయ్య

కల్హేర్. 20.జూన్. ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలలో చదివించండి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలతో మంచి విద్యను సంపాదించండి ఉప సర్పంచ్ కుల లక్ష్మయ్య సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని గ్రామపంచాయతీ మహదేవ్‌పల్లి మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను సర్పంచ్ నాగధర్ లక్ష్మీ పోచయ్య, ఉపసర్పంచ్ గులా లక్ష్మయ్య విద్యార్థులకు పంపిణీ చేశారు. చాకచక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ వి.భరత్, ఉపాధ్యాయులు వంశీకృష్ణ, వార్డు సభ్యులు కొమ్ముల గణేష్, నాగరాజు పాల్గొన్నారు.

సర్పంచ్ నాగధర్ లక్ష్మీ పోచయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని పిల్లలు శ్రద్ధగా చదువుకుంటే మంచి ఫలితాలే తలెత్తుతాయన్నారు. ఉపసర్పంచ్ గూల లక్ష్మయ్య. మాట్లాడుతూ పిల్లల విద్యాపై గ్రామ లో ని ప్రతిఒక్కరు చర్యలపై హితనిర్దేశం తెలిపి, తల్లిదండ్రులను పిల్లల చదువుకు శ్రద్ధ చూపాలని కోరారు. వేదికపై పాఠశాల హెడ్‌మాస్టర్ విభరత్ విద్యాబోధ్యతను మెరుగుపరచడానికి అధ్యాపకులు మరియు గ్రామస్థులు కలిసి



పనిచేయవలసిందిగా సూచించారు. అభియాన్ ద్వారా ప్రతి విద్యార్థి అవసరమైన పాఠ్యపుస్తకాలు పొందటం ద్వారా పాఠశాల చదువుదనం మెరుగు సాధిస్తుందని ఉపాధ్యాయుడు వంశీకృష్ణ తెలియచేశారు.

స్కూల్ అధ్యక్షత్వంలో నిర్వహించిన ఈ పంపిణీ కార్యక్రమం స్థానిక సమాజం మరియు విద్యా కార్యకర్తల ప్రశంసలకు అందుకున్నారు.

## తోర్నల్‌లో భూ భారతి - భూ రీ సర్వే గ్రామసభ అవగాహన సదస్సు విజయవంతం

-భూ రీ సర్వేకు తోర్నల్ గ్రామం ఎంపిక కావడం అదృష్టం : తహసీల్దార్ విష్ణుసాగర్



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 20: మనూర్ మండల పరిధిలోని తోర్నల్ గ్రామ రైతు వేదికలో గ్రామ సర్పంచ్ పి. సంగమేశ్వర్ పాటిల్ అధ్యక్షతన భూ భారతి – భూ రీ సర్వే గ్రామసభ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మనూర్ మండల తహసీల్దార్ విష్ణుసాగర్ హాజరై మాట్లాడుతూ..వంద సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే భూ భారతి భూ రీ సర్వేకు తోర్నల్ గ్రామం ఎంపిక కావడం గ్రామ ప్రజల అదృష్టమని అన్నారు. ఈ సర్వే ద్వారా భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారడంతో పాటు, నక్షా బాటలు లేని భూములకు సరైన మార్గాలు ఏర్పడి, భూ వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పి. సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ..భూ రీ సర్వే కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు సూచించిన విధంగా సహకరించాలని కోరారు. ఈ సర్వే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండటంతో పాటు గ్రామంలో సోదరభావం పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్, ఆర్ఐ, వీఆర్వో శంకర్ రెడ్డి, ఏవన్, ఏఈఓ వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత, ఉప సర్పంచ్ వినోద్ ఆంబోజి, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, వైజ్యనాథ్ శివారెడ్డి, హన్మారెడ్డి, యువజన సంఘం నాయకులు కోటారి నర్సింలు, ఖలేద్, హఫీజ్, కే.కే. నర్సింలు, జగన్నాథ్, రాజేష్, లాలప్ప, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌కు అంబేద్కర్ స్టడీ సర్కిల్

-ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 20: మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్‌కు అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ఎం. సంజీవ్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసి నారాయణఖేడ్ ప్రాంతానికి అంబేద్కర్ స్టడీ సర్కిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి, స్థానికంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కావాల్సిన నిధుల మంజూరు, సిబ్బంది నియామకాలకు పరిపాలన అనుమతులు వెంటనే జారీ చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ఇచ్చిన సానుకూల స్పందనపై ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో నారాయణఖేడ్ ప్రాంత యువతకు ఉన్నత విద్య, పోటీ పరీక్షల శిక్షణ అవకాశాలు మరింత అందుబాటులోకి రానున్నాయని ఆయన పేర్కొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత లేదా?
# కాంగ్రెస్ హామీ నెరవేర్చలేకపోయింది





**కల్హే ర్ 20.,జూన్.ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. నారాయణఖేడ్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రత మరియు వారి యొక్క కోరికను గాలిలో పెట్టిన దీపంలా అటు ఇటు లాడుతుంది నేటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొని ఉద్యోగ భద్రతపై వారికి హామీ నెరవేర్చాలని. గత 20 సంవత్సరాల నుంచి ఆశతో ఉన్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల కోరికను నిలబెడతారని ఆశ. ఉపాధి హామీ పథకం అమలుకు వెన్నెముక అయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత మరియు సరైన వేతనాలు కల్పించాలని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఈ హామీ నెరవేర్చలేకపోయింది. అరకొర జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న ఫీల్డ సిస్టెంట్లు, ఉద్యోగ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరసనలు తెలుపుతున్నా, వినతి పత్రాలు ఇస్తున్నా సర్కారు పట్టించుకోకపోవడంతో నిరాశే మిగులుతోంది.

**ప్రధాన అంశాలు:**

కీలక పాత్ర: ఫీల్డ్ అసిస్టెంట్లులి గ్రామాల్లో ఉపాధి పనుల పర్యవేక్షణ, కార్మికుల హాజరు నమోదు, పనుల కొలతలు, రికార్డుల నిర్వహణ, ఫొటోల అప్‌లోడ్, వేతనాల చెల్లింపు, జాబ్‌కార్డులు వంటి బాధ్యతలు నిర్వర్తిస్తారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం: వనమహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, మరుగుదొడ్ల నిర్మాణం, స్వచ్ఛ భారత్, ఇంకుడు గుంతలు, వైకుంఠధామాల అభివృద్ధి, గ్రామ నర్సరీలు, మట్టి రోడ్లు, పశువులు గొర్ల పాకలు, జల సంరక్షణ, పంట కాలువలతీత, ఫామ్‌పండ్స్, ఫిష్‌పాండ్స్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములవుతారు. ఇటీవల బాధ్యతలు: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ఫొటోలు అప్‌లోడ్, లబ్దిదారుల వివరాల నమోదు వంటి అదనపు బాధ్యతలు కూడా మోస్తున్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, పంచాయతీ కార్యదర్శుల స్థాయిలో చేయాల్సిన పనులు కూడా నిర్వహిస్తారు.

వేతనాల పరిస్థితి: నెలకు రూ. 9,800 నుంచి రూ. 12,370 వరకు మాత్రమే వేతనం వస్తుండగా, కుటుంబాలను అతిభారంగా నెట్టుకొస్తున్నారు. అరకొర జీతం సరిపోక అప్పుల పాలవుతున్నారు.

ఉద్యోగ భద్రత లేక ఆందోళన: క్రమబద్ధీకరణ లేక ఉద్యోగాలు గాలిలో దీపంలా ఉన్నాయి . ఉద్యోగ భద్రత లేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ హామీ మరియు వివక్ష: కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు "మాకు మద్దతివ్వండి.. పేస్కేలు పొందండి" అంటూ ప్రచారం చేసి ఓట్లు వేయించుకుంది. కానీ, అధికారం లోకి వచ్చిన తర్వాత మరిచిపోయింది. ఉపాధి హామీ ఉద్యోగాలకు తక్షణమే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా, నేటికీ అమలు చేయడం లేదు.

**ఆగ్రహం మరియు నిరాశ**

గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్నా, ఇరువై ఏళ్లుగా సేవలు అందిస్తున్నా, తమకు కనీస గుర్తింపునివ్వడం ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నా, వారి ఉద్యోగ భద్రత మరియు వేతనాలపై సర్కారు పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం కనిపిస్తుంది. ఇచ్చిన హామీ నెరవేర్చాలని వేడుకోలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు, కాంగ్రెస్ సర్కారు తక్షణమే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఇది లేకపోతే, గ్రామీణాభివృద్ధి అమలుకు వెన్నెముక అయిన ఫీల్డ్ అసిస్టెంట్ నిరాశ మరింత పెరిగి, ఉపాధి హామీ పథకం అమలుపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. అన్ని రకాల కోరికలను నెరవేసే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ యొక్క ఇచ్చిన హామీ మేరకు కోరికలు నెరవేర్చాలని ప్రజలు మరియు వక్తలు కోరుకుంటున్నా.

## ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, జూన్ 20(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం శనివారం జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మాణిక్ రావ కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ అభినంద నలు తెలియజేశారు. వెంకటేశం పార్టీకి మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు చేస్తూ అందు బాటులో ఉండాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ లు వెంకటేశం, నరసింహ గౌడ్ ,వివిధ గ్రామాల సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 20:** నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ సాధించిన మల్లేపల్లి విద్యార్థినికి సీ.ఎం అభినందనలు




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మల్లేపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ బాలికల వసతి గృహానికి చెందిన విద్యార్థిని రామవత్ మల్లేశ్వరి పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటి జిల్లా, వసతి గృహానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం, రూ.5,000 నగదు బహుమతి అందజేశారు. విద్యార్థిని సాధించిన విజయంపై ప్రధానోపాధ్యా యురాలు, ఉపాధ్యాయ బృందం, వసతి గృహ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## పదో తరగతి ఫలితాల్లో కొండాపూర్ మండలం విద్యార్థి సంగారెడ్డి జిల్లా టాపర్కు రూ.లక్ష పంపిణీ.

అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.




**కొండాపూర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా పదోతరగతి ఉత్తీర్ణతలో జిల్లా టాపర్గా నిలిచి పదో తరగతి ఫలితాల్లో 594 మార్కులతో జిల్లాలో టాపర్గా నిలిచిన కొండాపూర్ మండలం మల్కాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని వర్షితకు గౌరవం దక్కింది. ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు రూ. లక్ష నగదు పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యున్నత ప్రతిభ కనబరిచినందుకు వర్షితను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని ఘనతపై గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్ బర్త్డే వేడుకలకు కాంగ్రెస్ నేతల 'కాపు'..

మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలానా..!

జోగిపేటలో కనిపించని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** రాహుల్ గాంధీని భావి ప్రధానిగా భావిస్తున్న కాంగ్రెస్ నేతలు.... ఆయన జన్మదిన వేడుకలు జరపకుండా కాపుగా ఉన్నారు.... . ఇది ఎక్కడో కాంగ్రెస్ అధికారం లేని రాష్ట్రంలో లోని విషయం కాదు.... కాంగ్రెస్ అధికారంలో ఉండి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్ మండలం జోగిపేటలోని కాంగ్రెస్ నేతల వ్యవహార తీరు....

జూన్ 19న దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కానీ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి గా ఏఐసిసి శాశ్వత సభ్యుడు ప ప్రాతినిధ్యం వహిస్తున్న ఆందోల్ నియోజకవర్గం లోని ప్రధాన కేంద్రమైన జోగిపేటలో మాత్రం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించలేదు కాంగ్రెస్ నేతలు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఒకింత నచ్చుకున్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామని ఓవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటే జిల్లాల్లో పరిస్థితి విధంగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు జోగిపేట లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహా సీనియర్ కాంగ్రెస్ శ్రేణులు ఉంటారు అయినప్పటికీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించకపోవడం విశేషం....

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ కు నిండు ప్రాణం బలి..



**కొండాపూర్ ప్రజా జ్యోతి** నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపిన వ్యక్తి నిండు ప్రాణాన్ని కోల్పోయిన సంఘటన కొండాపూర్ మండలంలో చోటుచేసుకుంది. కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశ్ సాకేత్ వయస్సు 27 సం.తండ్రి శ్యామ్ లాల్ సాకేత్ మధ్యప్రదేశ్ వాస్తవ్యులు పటాన్చెరు మండలం లక్డారం గ్రామంలో నివాసం ఉంటున్నాడు. వృత్తి డ్రైవర్. శనివారం ఉదయం 3:30 సమయం లో మహితబ్ఖాన్ గూడ నుండి సంగారెడ్డి వైపు టిప్పర్ నెం.టీజీ 07వి 2464 గల వాహనాన్ని నడుపుతూ వస్తున్న క్రమంలో మార్గమధ్యలో కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని గోదాం వద్ద ఆగి ఉన్న లారీ నెం. ఏపీ 16టీబీ 9918 ని వెనక నుండి టక్కరు ఇవ్వగా అతనికి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి మామ దాదు లాల్ సాకేత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వరుణయాగం..!



**జహీరాబాద్, జూన్ 20(ప్రజా జ్యోతి న్యూస్)** వర్షాలు సమృద్ధిగా కురిసి, ఖరీఫ్ సీజన్లో పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శనివారం సాయంకాల సమయంలో వరుణయాగం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ యజ్ఞంతో పాటు జ్యోతిర్లింగాలకు అఖండ జలాభిషేకం ప్రారంభించారు. గణపతి హోమం, రుద్రాభి షేకం, నవగ్రహ పూజ, ప్రత్యేక హారతులు, వేద పారాయణం నిర్వహించారు. వరుణ యాగానికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు ఎమ్మెల్యే మాణిక్‌రావును ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్ రాజు, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశం, తుకారాం, వేద పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతి నిధులు, భక్తులు పాల్గొన్నారు.

## రాజీమార్గం రాజ మార్గం.

**లోక్ అదాలత్‌లో ప్రత్యేక 658 కేసులు పరిష్కరించుకున్నట్లు నారాయణఖేడ్.జడ్జి హిమబిందు.**




**కల్హేర్. 20.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివాదాలను రాజీకరణ మార్గద్వారా తొలగించినట్లు న్యాయమూర్తి హిమబిందు పేర్కొన్నారు. , కక్షిదారులు రాజీతోనే సమస్యలను సర్దుబాటు చేసినప్పటి ద్వారా మామూలైన పరిష్కారాలు వెలువడగా, కుటుంబ సంబంధ వివాదాలు, కోర్టు సమస్యలు మరియు చిన్న పరిధి దావాలు ప్రధానంగా పరిష్కారమైనవి. లోక్ అదాలత్ ద్వారా సమ లెన్సెస్ మరియు సమాధానకర మరో పరిష్కారాన్ని చూపించిందన్నారు. పట్టణ పోలీసు మరియు స్థానిక అధికారుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికుల స్పందన సానుకూలంగా ఉండి, తదుపరి సమయాల్లో మరిన్ని పర్యవేక్షణల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# మల్కాపూర్ శివారులోని గోదాం వద్ద టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

## ప్రమాదంలో మృతి పట్ల పలు అనుమానాలు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** : కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులోని గోదాం సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిద్ధి ప్రాంతానికి చెందిన ప్రకాష్ సాకేత్ (27), ప్రస్తుతం పటాన్‌చేరు మండలంలోని లక్డారామ్ గ్రామంలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున మహతాబ్‌ఖాన్‌గూడ నుంచి సంగారెడ్డి వైపు టిప్పర్ వాహనం (౮+ 07ఎ 2467) నడుపుకుంటూ వస్తుండగా, ఉదయం సుమారు 3.30 గంటల సమయంలో మల్కాపూర్ గ్రామ శివారులోని గోదాం వద్ద రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీ (ఊా 16దీ 9918)ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రకాష్ సాకేత్ తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువు దాదులాల్ సాకేత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కుమార్, స్టార్ అగ్రి మేనేజర్ మనోహర్ రెడ్డి, సూపర్వైజర్ కుమార్‌ల నిర్లక్ష్యం వల్లే ప్రమాదమా?

ఇదిలా ఉండగా, గోదాం నిర్వాహకుడు ప్రేమ్ కుమార్, స్టార్ అగ్రి మేనేజర్ మనోహర్ రెడ్డి, సూపర్వైజర్ కుమార్‌ల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పలువురు లారీ డ్రైవర్లు ఆరోపించారు. రోడ్డు పక్కన తగిన హెచ్చరికలు, భద్రతా చర్యలు లేకుండా లారీని నిలిపివేయడం వల్లే ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న 27 ఏళ్ల యువకుడు మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్ర విషాదంలో



మునిగిపోయింది. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం అందించాలని కుటుంబ సభ్యులు, సహచర డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ లో అక్రమ మట్టి జోరుగా రవాణా

**స్థానికులు ఆందోళన. గుట్టు చప్పుడు కాకుండా అక్రమ తవ్వకాలు స్థానిక అధికారులకు తెలుసా? లేక ఒత్తిడి?**

**కల్హే ర్. 20.జూన్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని సంయుక్త కల్హే ర్ – సిర్గాపూర్ మండలంలోని ప్రజలు నల్లవాగు డ్యాంలో చెరువు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారన్నారు. స్థానికుల ఆరోపింపులు ప్రకారం, చెరువు మట్టిని రైతులకు సొంత పొలాల కోసం అనుమతిస్తూ ఉన్నా, అదే అవకాశాన్ని దుర్వినియోగపరచి ఇటుక బట్టీ నిర్వాహకులు జేసీబీలు ఉపయోగించి మట్టిని తవ్వించి, ట్రాక్టర్ల ద్వారా అదృశ్యంగా తరలిస్తున్నట్లు సమాచారం.

ప్రమాణాలు మరియు ప్రభావం

స్థానికులు పేర్కొన్నట్లే, ఎక్సవేషన్ కార్యాచరణ స్థానిక అధికారుల, ఈస్పెషల్లి పట్టణ పంచాయతీ లేదా మండల కార్యాలయ అభివృద్ధి కార్యదర్శుల కనుసన్నుల ఆధ్వర్యంలోని జరుగుతోందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు చట్టవిరుద్ధంగా తవ్విన మట్టితో కట్టడం, నేలనాశనం, నీటి మార్గాల్లో గడిచి నీటి నిల్వ తగ్గటం వంటి సమస్యలు చోటుచేసుకుంటాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టిని రవాణా చేయడంవల్ల రహదారులపై ట్రాఫిక్



సమస్యలు, ధూళి–శబ్ద కాలుష్యం కలగడం, చుట్టుపక్కల వ్యవసాయ భూముల నాణ్యతలో పడిపోయే ప్రమాదాలు కూడా ఉండొచ్చని ప్రజలు హెచ్చరించారు.

### స్థానికుల డిమాండ్లు

అధికారులు తక్షణ చర్యలు తీసుకుని అక్రమ తవ్వకాన్ని నిలిపివేయాలని. డ్యాం పరిధిలో చుట్టూ పౌరుల అభద్రత కోసం రౌత్రమైన కంట్రోల్–పోస్టులు ఏర్పాటు చేయాలని. మట్టివేట మొదలైన ఏమైనా అనుమతులుంటే వాటి ధృవపత్రాలు చూపించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. బాధితులకు నష్టపరిహారం లేదా పునరుద్ధరణ పథకాలు ఉండాలని కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే భూపాల రెడ్డి రైతుబంధు చర్చలో పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్. ఎమ్మెల్యే సంజీవరెడ్డి పై తీవ్ర విమర్శలు



**కల్హే ర్. 20.జూన్ జ్యోతి** నియోజకవర్గంలో అన్ని రకాల వెనుకబడడానికి కారణం కాంగ్రెస్ అని రోడ్లు పచ్చడి మూడు సంవత్సరాల అవుతున్న చేయించే నాథుడు లేడని కల్హే ర్ నుంచి మాసనపల్లి చెడిపోయిన రోడ్ను మరమ్మత్తు చేయడానికి జల్సే రెండున్నర సంవత్సరాలు పుడితే అయిపోయింది కానీ రోడ్డు యధా విధంగానే ఉంది మీ ప్రజలు కన్నీటిపర్వంతో తెలుపుతున్నారు పరుగు జిల్లా అయినా పిట్లంకుపోవడం మూడు కిలోమీటర్ల రాధా రెండు నిర్మించడానికి ప్రతిపాదనలు తీసుకొచ్చిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం బాధగా ఉంది ) --- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. ఖేడ్ ఎంపీ సంజీవ్‌డీనిపై తీవ్రవిమర్శలు చేశారు. సంజీవ్ అబద్దాలు మాట్లాడుతున్నారని, ఆయన చెప్పే మాటలకు ప్రజల్లో విశ్వాసం ఉండకూడదని భూపాల్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును ఆలస్యంగా ఇస్తున్నప్పటికీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పుడే, అంతినాటికి "ఇస్తున్నాం" అంటూ ప్రశంసలు పొందటాన్ని సిగ్గుచేటునని ఆయన అన్నారు. భూపాల్ ఫిర్యాదు ప్రకారం, ముగ్గురు విడతలుగా ఇచ్చాల్సిన రైతుబంధు బకాయిలను ఇప్పటి వరకు పూర్తిగా ఇవ్వలేదని, కొత్త ఖరీఫ్ విడతలో రైతుబంధు రెండు ఎకరాల వరకే పరిమితం చేయబడిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం అధికారంలోకి వచ్చాక ట్రీలరులకు (ట్రాక్టర్లు) సబ్సిడీ ఇచ్చినట్లు అధికారుల ప్రకటనలు చేస్తున్నా, నిజంగా ఎంతమందికి ట్రాక్టర్లు సబ్సిడీపై అందించినారో స్పష్టంగా చెప్పమని ఆయన డిమాండ్ చేసింది. అంతేకాక, భూపాల్ రెడ్డి స్థానిక రైతుల ప్రయోజనాలపై పాలకక్షల్లో కనీస పరస్పరసమన్వయం లేదని, చెప్పిన మాటలు పర్యవేక్షణ లేకుండానే ప్రచారం చేస్తున్నారంటూ ఆరోపించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు మరియు ప్రభుత్వాన్ని బకాయిలను తక్షణమే విడుదల చేయమని పిలుపునిచ్చారు. పార్ట్‌వార్డు: ఖేడ్ ఎంపీ సంజీవ్‌డీకి ఈ ఆరోపణలపై స్పందించమని కోరారు; వివరణ అందిన వెంటనే సమాచారం ఇవ్వబడుతుంది.

## చిట్టీల మాస్టర్‌పై సస్పెన్షన్

**వరంగల్ :** బడిలో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు.. బయల పెద్ద ఎత్తున చిట్టీల వ్యాపారం చేస్తూ అడ్డంగా బుక్కయ్యాడు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ ఫైనాన్స్ దందా నడిపిస్తున్న మ్యాథ్స్ టీచర్‌ను విద్యాశాఖ సస్పెండ్ చేసింది. వివరాల్లోకి వెళితే, హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో కలువల ఎల్లయ్య అనే వ్యక్తి మ్యాథ్స్ టీచర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఈయనగారు స్కూల్ టైమింగ్స్ దాటిన తర్వాత ప్రభుత్వ రూల్స్ కి పూర్తిగా విరుద్ధంగా ప్రైవేటుగా చిట్టీల వ్యాపారం నడిపిస్తున్నాడు. ఈ క్రమంలోనే చిట్టీల డబ్బుల విషయంలో పలువురిని మోసం చేశాడంటూ ఇటీవల ఎల్లయ్యపై బాధితులు ఫిర్యాదులు చేశారు.ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ఇలాంటి ప్రైవేట్ దందాలు చేయడంపై హనుమకొండ జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఈ ఆరోపణల నిగ్గు తేల్చేందుకు ఒక ప్రత్యేక విచారణ కమిటీని రంగంలోకి దించారు.